# సమీక్ష

## రామాయణం

రామాయణము హిందువులకు పవిత్ర గ్రంథం. రామాయణము అంటే శ్రీరాముని చరిత్ర. శ్రీరాముడు అనగానే మనకు గుర్తుకు వచ్చేది నవ్వుతూ ఉండే కోదండరాముని విగ్రహం.

రామాయణ గ్రంథమును వాల్మీకి మహర్షి సంస్కృతములో వ్రాశారు. వాల్మీకి బోయవాడు. బోయవాడు నుంచి గొప్ప మహర్షిగా మారి రామాయణం రచించారు. వల్మీకం (పుట్ట) నుంచి బయటకి వచ్చి వాల్మీకి మహర్షి అయ్యారు. నారద మహర్షి ఆయనకి రామ మంత్రాన్ని బోధించారు.

దశరథ మహారాజు అయోధ్యా నగరానికి రాజు. ఆయనకి ముగ్గురు భార్యలు. పిల్లల కోసం యజ్ఞం చేస్తే అగ్ని దేవుడు పాయసం ఇచ్చాడు. దాన్ని తిన్న రాణులకి పిల్లలు పుట్టారు. కౌసల్యకి రాముడు, కైకేయికి భరతుడు, సుమిత్రకి లక్ష్మణుడు, శత్రుఘ్నుడు అనే కవల పిల్లలు పుట్టారు.

పిల్లలు పెద్దయ్యాక విశ్వామిత్ర మహర్షి వచ్చి యాగరక్షణ కోసం రామలక్ష్మణులని అడవికి తీసుకువెళ్ళారు. అక్కడ వారు తాటకి,

Scanned with CamScanner

మొదలగు రాక్షసులను సంహరించారు. జనక మహారాజు కుమార్తె అయిన సీతని రాముడు వివాహం చేసుకున్నాడు. అయోధ్యకి రాముడు సీతని తీసుకువచ్చాడు. దశరథ మహారాజు రామునికి పట్టాభిషేకం చేయాలనుకున్నాడు. కైకేయి అడ్డు చెప్పి తన కుమారుడు భరతునికి రాజ్యాభిషేకం చెయ్యాలంది. రాముడు 14 సంవత్సరములు అడవికి వెళ్ళాలి అంది.

రాముడు తండ్రి మాట ప్రకారం సీత, లక్ష్మణులతో కలిసి అడవికి వెళ్ళాడు. భరతుడు అడవికి వచ్చి రాజ్యానికి రమ్మని అడిగినా రాముడు వెళ్ళలేదు. రావణుడు సీతని అపహరించి లంకకు తీసుకువెళ్ళాడు. సీతని వెతుకుతు హనుమంతుడు సుగ్రీవులని కలుసుకున్నారు రామలక్ష్మణులు. హనుమంతుడు లంకలో వున్న సీతని చూసి వచ్చి రామునికి చెప్పాడు. సముద్రము మీద వారధి కట్టి వెళ్ళి రావణాసురుని చంపి సీతని తీసుకుని అయోధ్యకి వెళ్ళాడు. శ్రీరాముడికి పట్టాభిషేకం జరుగుతుంది.

రాముడు అనగానే మనకి గుర్తుకు వచ్చేది తండ్రికి ఇచ్చిన మాట కోసం ఆయన అడవులలో

Scanned with CamScanner

14 సంవత్సరాలు గడపటం. కొడుకు ఎలా వుండాలో రాముని చూసి మనం నేర్చుకోవాలి. రాజు ఎలా ఉండాలో రాము పరిపాలన వలన మనకి తెలుస్తుంది. అన్నగా తమ్ముళ్లని ఎలాగా రక్షించాలో రాముడు చూసి నేర్చుకోవచ్చు. రామ రాజ్యంలో ఎవరికీ ఏలోటు లేదు.

ఈ కథలో నాకు నచ్చని విషయం ఏమిటంటే శ్రీరాముడికి కోపం రాదు. రాముడు రాజకుమారుడయిన 14సంవత్సరాలు అడవిలో ఉన్న, తన తల్లిదండ్రులను నిందించలేదు. లంకలో ఉన్నప్పుడు ఆంజనేయస్వామి సీతను రాముడు దగ్గరికి తీసుకెళ్తాను అని చెప్పిన రాముడే నన్ను తీసుకెళ్లాలి అని సీత కోరింది.

ఈ కథలో నాకు నచ్చనివాడు దశకంఠుడు. ఎందుకంటే అతను వేరేవారి భార్యను బలవంతంగా ఎత్తుకువచ్చాడు. రాముడు వాలిని చాటుగా చంపటం నాకు నచ్చలేదు.

శ్రీ రామయుగంలో రాముడు కట్టిన రామసేతు ఇప్పటికి వరకు వున్నది.

రామాయణం ప్రతి ఇంట్లో
ఉండాల్సిన గ్రంథం.

Scanned with CamScanner